# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 303 | వరంగల్ | బుధవారం, 09 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02




పోలీసుల ప్రవర్తన సిగ్గుచేటు : బీఆర్ఎస్ 2

# శాసనసభను నడిపించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్యానల్ స్పీకర్ హోదాలో సభాధ్యక్ష స్థానంలో ఆసీనులై సభను నడిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సభ సమర్థవంతంగా సాగేందుకు ప్యానల్ స్పీకర్ గా స్పీకర్ స్థానంలో అనుభవజ్ఞుడైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూర్చున్నారు. అనంతరం సభలో వివిధ ప్రజాసమస్యలపై జరిగిన చర్చలను ఆయనకు ఉన్న అనుభవంతో చాకచక్యంగా నిర్వహించారు. సభా నియమావళికి కట్టుబడి, ప్రతిపక్ష, అధికార పక్ష సభ్యులకు తగిన సమయాన్ని ఇస్తూ సభను ఎంతో గౌరవప్రదంగా నడిపించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహా బిఆర్ఎస్ నాయకులు తాత మధు, నవీన్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బిఆర్ఎస్ నాయకుల ప్రవర్తనకు బాధ్యత తీసుకొని కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ప్రవేశపెట్టిన తీర్మాణాన్ని ఏకగ్రీవంగా అమోదించారు. మాజీ మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా, ఎంపీగా ఎన్నో ఏళ్ల సుదీర్ఘ రాజకీయ పరిజ్ఞానం కలిగిన కడియం శ్రీహరి గారు సభాధ్యక్ష హోదాలో చూపిన సామర్థ్యం, క్రమశిక్షణ ఆయన పార్లమెంటరీ అనుభవానికి అద్దం పట్టాయి. స్పీకర్ స్థానంలో ఆయన సభను నిర్వహించిన తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు.





# రెచ్చిపోతున్నా బీఆర్ఎస్ నాయకులు

## అసెంబ్లీలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** అసెంబ్లీ ప్రాంగణంలో సభాపతి కి జరిగిన అవమానం గురించి ఎలా మాట్లాడాలో కూడా అర్థం కావడం లేదని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పేర్కొన్నారు.అసెంబ్లీలో రాష్ట్ర ప్రజల సమస్యలపై కంటే ప్రతిపక్ష పార్టీ చేసే అరాచకాలపైనే చర్చించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం నుంచి ఎవరూ మాట్లాడకుండా అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు.శాంతమూర్తిలా ఉండే సభాపతి పై అవమానకరంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ఉదాసీనంగా ఉండడం వల్లే బీఆర్ఎస్ నాయకులు రెచ్చిపోతున్నారన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# వృద్ధుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**డా. లవకుమార్ రెడ్డి**

పాలకుర్తి వాణి, జనగామ : వృద్ధుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తో పని చేస్తున్నదని, ఇందులో భాగమే ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ల నిర్వహణ అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనగామ చైర్మన్ డా. డి. లవకుమార్ రెడ్డి అన్నారు . ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో ఒమేగా హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సౌజన్యం తో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో మంగళవారం ఉదయం నిర్వహించిన ఉచిత వైద్య పరీక్ష శిబిరం, అవగాహన సదస్సు లో పాల్గొని ప్రసంగించారు. ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్, జనగామ సూపరింటెండెంట్ కన్న పరశురాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డా లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక వయోవృద్ధులు ప్రభుత్వం కల్పిస్తున్నసౌకర్యాలను సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. గుండె సంబంధిత వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ ప్రత్యేకించి మధుమేహం ఉన్న వారు అప్రమత్తంగా ఉండడము అనివార్యము అని గుండె జబ్బుల ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏ. నాగూర్ అన్నారు. ఆయన శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షుగర్, బి పి వ్యాధి గ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరూ నిర్ణీత నియమం ప్రకారం నిద్రపోవాలని సూచించారు. ప్రతి మనిషికి గుండె సక్రమంగా పని చేసినపుడే ఆరోగ్యం గా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. సభాధ్యక్షుడు ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్న పరశురాములు మాట్లాడుతూ వయో వృద్ధుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సెంటర్ లో వృద్ధుల సౌకర్యార్థం దిన పత్రికలు, టివి సౌకర్యం, గ్రంధాలయం, క్యారమ్, చెస్, టేబుల్ టెన్నీస్ సౌకర్యం కలదని ప్రతి రోజు ఉదయం 9 గం. ల నుండి సా 5 గం ల వరకు సెంటర్ తెరిచి ఉంటుందని తెలిపారు. శిబిరంలో పాల్గొని లబ్ది పొందిన 72 మంది లబ్ది దారులు వారికి బి పి, ఇ సి జి, 2డి ఇకో పరీక్షలు నిర్వహించి సేవలందించిన ఒమేగా హాస్పిటల్స్ హైదరాబాద్ వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ శిబిరంలో ఎండోక్రైనాలజిస్ట్ డా. సుదీప్, పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, కె. శ్రవణ్, క్లబ్ కోశాధికారి బి . వీరయ్య, రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అల్లాడి ప్రభాకర్ రావు, గాదె క్యాతరిన్, పజ్జూరి గోపయ్య, క్రిష్ణ జీవన్ బజాజ్, లయన్స్ నాయకులు నాగబండి రవీందర్, ఏ . మహేశ్వర్, ఎల్. శంకరలింగం, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ప్రవర్తన సిగ్గుచేటు

### జనగామలో మహిళల ధర్నా

**పాలకుర్తి వాణి, జనగామ :** మాజీ మంత్రులు సబిత ఇంద్రా రెడీ, సునీతలక్ష్మా రెడ్డిలకు జరిగిన అవమానం తెలంగాణ మహిళల ఆత్మగౌరవంపై దాడి అని బిఆర్ఎస్ మహిళా నాయకులు అన్నారు. జనగామ చౌరస్థలో వారు పోలీస్ ల వైఖరిని నిరసిస్తూ ధర్నా చేపట్టి పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. ఈనెల 7 న అసెంబ్లీ ఎదుట నిరసనను తెలియజేయడానికి వచ్చిన బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు బాధ కరమని అన్నారు. అడ్డుకునే పేరుతో వారి చీర లాగుతూ, జుట్టు పట్టుకుని ఈడ్చే స్థాయికి పోలీసులు దిగజారడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని మండిపడ్డారు. ప్రజల కోసం ప్రశ్నించే మహిళా ఎమ్మెల్యేలకే అసెంబ్లీ సాక్షిగా ఇలాంటి అవమానం జరిగితే, సామాన్య మహిళలకు ఈ ప్రభుత్వం ఏం రక్షణ కల్పిస్తుందని ప్రశ్నించారు. ఇదీ ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలకు జరిగిన అవమానం కాదని, యావత్ తెలంగాణ మహిళా సమాజానికి జరిగిన అవమానం అని వారు వాపోయారు. మహిళలను గౌరవిస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి ఏం సమాధానం చెబుతుందని వారు అన్నారు. ఎమ్మెల్యేలపై దురుసుగా వ్యవహరించిన పోలీసులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బాల్ సిద్ది లింగం,మహిళా మాజీ కౌన్సిలర్లు గాడిపల్లి ప్రేమలత రెడ్డి, వాంకుడోత్ అనిత, పేర్నె స్వరూప, మహిళలు పాల్గొన్నారు.

# పెద్దవంగరలో బీఆర్ఎస్ నిరసన



**పాలకుర్తి వాణి, పెద్దవంగర** : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా పెద్దవంగర మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ..ఎమ్మెల్యేలపై దాడులు, మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచిత వ్యవహారాన్ని ఖండించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో వి.రామచంద్రయ్య శర్మ మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్, శ్రీరామ్ సంజయ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీరామ్ సుధీర్, రసాల సమ్మయ్య, కనుకుంట్ల వెంకన్న మండల పార్టీ ఉపాధ్యక్షుడు, దుంపల సమ్మయ్య, సల్దెండి సుధాకర్, కుందూరు వెంకన్న, గుగులోతు కవిత సర్పంచులు, పసువేటి వెంకట్రామయ్య మాజీ ఎంపీటీసీ, నిమ్మల విజయ గ్రామ పార్టీ అధ్యక్షురాలు, కేశబోయిన కుమారస్వామి, చిలుక బిక్షపతి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కూకట్ల వీరన్న, వల్లపు యాకయ్య, నునావత్ బాలు నాయక్ మాజీ సర్పంచ్, శ్రీరామ్ రాము, మొర్రిగాడుదుల శ్రీను మాజీ ఉపసర్పంచులు, కూతురు అనుదీప్, శ్రీరామ్ నవీన్, కూకట్ల సతీష్, బొల్లు సతీష్, జి. భరత్, బొమ్మెర నాగేష్, పాకనాటి సోమిరెడ్డి, పోతుగంటి శ్రీశైలం, బోనం యాకయ్య, యాసరపు ప్రవీణ్, కొమ్ము ఐలయ్య, ఎండి హాఫీజ్, మహాకాళి యాకయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# మహిళా ఉద్యోగులు ఉన్న అసెంబ్లీలో చొక్కాలు విప్పుకుని..

### అసభ్యంగా ప్రవర్తించడం సిగ్గుచేటు..

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలపై తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో మహిళా ఎమ్మెల్యేలు తెలంగాణ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సహచర మహిళా ఎమ్మెల్యేలతో కలిసి మహిళా కమిషన్‌ను కలిసి ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి దేవాలయంగా భావించే అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరు తీవ్రంగా బాధించిందని,ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, మహిళా ప్రజాప్రతినిధులు ఉన్న ప్రదేశంలో చొక్కాలు విప్పుకుని బహిరంగంగా నిరసన వ్యక్తం చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని, ఇది అత్యంత సిగ్గుచేటైన ఘటన అని అన్నారు.అసెంబ్లీ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికపై సభ్యులు తమ నిరసనను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తం చేయాలని,కానీ హద్దులు దాటి అసభ్యకరంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. శాసనసభ స్పీకర్‌ను అసభ్యకరమైన పదజాలంతో దూషించడం మరింత బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.సభకు అధ్యక్షత వహించే స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్క శాసనసభ్యుడిపై ఉందని తెలిపారు.రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత దూషణలకు దిగడం సరైన పద్ధతి కాదని అన్నారు.మహిళల గౌరవం, భద్రతకు సంబంధించిన అంశాలను తేలికగా తీసుకోకూడదని,అసెంబ్లీలో జరిగిన ఈ ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారత, మహిళల గౌరవం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.మహిళలను అవమానించే ఎలాంటి ప్రవర్తననైనా సహించేది లేదని యశస్విని రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో పాటు పలువురు మహిళా ఎమ్మెల్యేలు పాల్గొని,అసెంబ్లీలో చోటుచేసుకున్న ఘటనపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

# అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ వినతి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి : బీఆర్ఎస్** వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి మాజీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావులు వినతి పత్రం సమర్పించి మాట్లాడారు.అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, 420 అబద్ధపు హామీలతో 1000 రోజుల పాలన కొనసాగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి పట్టణ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గడ్డం కిరణ్, వివిధ గ్రామాల సర్పంచులు, బానోత్ మహేందర్ నాయక్, గణపురం రేణుక సురేష్, పార్టీ నాయకులు మాటూరి యాకయ్య, పాము శ్రీనివాస్, పాలకుర్తి ఉపసర్పంచ్ గాదెపాక కిరణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341